18వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 5 జనవరి 2025 పేజీలు : 11

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి,మేజర్ న్యూస్ (జనవరి 04):** ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని విడతలవారీగా నెరవేరుస్తామని వికారాబాద్ శాసనసభ్యులు,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మిగతా 3లో

# పేదలకు "సూర్య" అండగా నిలవాలి

- సూర్య దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు
- పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- షాద్‌నగర్‌లో సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 04): పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య దిన పత్రిక పనిచేయాలని పంచాయితీరాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కోరారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండ లం మధురాపూర్ గ్రామంలో జనరల్ కమ్యూనిటీ భవనాన్ని ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా సూర్య నియోజకవర్గ ప్రతినిది రాఘువేందర్ గౌడ్ ఆద్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో మంత్రి సీతక్క కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలతో కలసి సూర్య దిన పత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముందుగా సూర్య దినపత్రిక యాజ మాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. పేద ప్రజలకు సూర్య పత్రిక ఎల్లప్పుడు అండగా నిలవడమే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. మిగతా 2లో

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి.
- జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో పిల్లలచే రోడ్డు భద్రత ప్రమాణాలపై భారీ ర్యాలీ
- గురుకులాల్లో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్




వికారాబాద్ జిల్లాప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 04): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు బోనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మిగతా 3లో



## మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పెద్దపీట

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- మహిళా సంఘాలకు రు50 కోట్లు మంజూరు
- ఉచిత బస్సు ఇస్తే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు
- పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- ఫరూఖ్‌నగర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 04): మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలే ముందుడే విదంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని మధురాపూర్ గ్రామంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంబించారు. మిగతా 2లో

## న్యూ ట్రెండ్ పావురాల బెట్టింగ్...

-తెలంగాణ టు ఆంధ్ర -ఇక్కడ వదిలితే అక్కడికి చేరుకోవాలి...

-ఎవరి పావురం ముందు చేరుతుందో వారే విజేత.....

-బెట్టింగ్‌లో సరికొత్త ట్రెండ్... -పరిగిలో కలకలం రేపుతున్న పావురాల బెట్టింగ్..

-ఘటనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన పరిగి పోలీసులు....



పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 04). పరిగి పట్టణంలో శనివారం పావురాలు పావురాల బెట్టింగ్ కలకలం రేపింది. పావురాలు తీసుకొచ్చి ఆకాశంలోకి వదులుతూ పట్టుపడ్డారు. తీరా ఎందుకు వదులుతారు అని ఆరా తీస్తే అది పావురాల బెట్టింగా బయటపడింది. పరిగి పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో ఓ ట్రాలీ ఆటోలో తెచ్చిన పావురాలను ఆకాశంలోకి వదులుతుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ట్రాలీ ఆటోను తనిఖీ చేయగా 20 బాక్సులలో సుమారు 250 పావురాలు ఉన్నట్లు సమాచారం. తెచ్చిన వాటిలో రెండు బాక్సులలోనీ 40 పావురాలను ఆకాశంలోకి వదినట్లు సమాచారం. అక్కడ వాకింగ్ చేస్తున్న పరిగి స్థానిక వ్యక్తులు మా ప్రాంతానికి తెచ్చి ఇక్కడ పావురాలను ఎందుకు వదులుతున్నారు అంటూ నిలదీశారు. మిగతా 3లో

ఒక కోటి 80 లక్షల నిధులతో

# అభివృద్ధికి శ్రీకారం

- పెద్ద చెరువు కట్ట ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 04): మీర్పేట్ కార్పొరేషన్ పెద్ద చెరువు కట్టపై ఫిన్సింగ్, క్రీడా ప్రాంగాణ అభివృద్ధి కొరకు ఎల్ ఆర్ ఎస్ నిధులతో కోటి 80 లక్షల రూపాయలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11 డివిజన్ లో పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి కొరకు ఒక కోటి 80 లక్షల రూపాయలు ఎల్‌ఆర్‌ఎస్ నిధులతో మిగతా 2లో



# పేదలకు "సూర్య" అండగా నిలవాలి



**మొదటిపేజీ తరువాయి...** ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే దిశగా సూర్య ప్రతినిధులు నిలవాలన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిదులకు ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడు వాస్తవాలను ప్రతిబింబించాలని, వాస్తవాలను రాయాలని కోరారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తున్న సూర్య దిన పత్రిక నియోజవవర్గ, మండల విలేకరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పరంగా సూర్య దినపత్రికకు తమ వంతు సహకారం ఉంటుందని, పార్టీ వర్గాలు కూడా తోడుంటాయని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా సూర్య దిన పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సులోచనా కృష్ణారెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, డైరక్టర్ కరుణాకర్, మాజీ మున్సిపల్‌చైర్మెన్ విశ్వం, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు వెంకట్రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావన్ రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, మాజీ ఎంపిటిసి బార్గవ్‌కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ఎండి ఇబ్రాహిం,సుదర్శన్ గౌడ్, జిల్లెల రాంరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి, సూర్య దినపత్రిక విలేకరులు లక్కాకుల రమేశ్‌కుమార్, వెంకటేశ్, గోపాల్, దర్శన్ గౌడ్, ప్రబాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక కోటి 80 లక్షల నిధులతో

# అభివృద్ధికి శ్రీకారం

**మొదటిపేజీ తరువాయి...** శ్రీకారం చుట్టి అట్టి పనులకు కార్పొరేషన్ సిబ్బంది ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... ఇట్టి పనులు నెలరోజులు లోపట పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులన్ని ఆదేశించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు చెరువుల అభివృద్ధికి ఎంతో సహకరించే వారిని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ ఉన్నా పనులకు వెంటనే ఫండ్ రిలీజ్ చేయగలరని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని శాఖలు ఆయన దగ్గరని పెట్టుకొని అభివృద్ధి పనులను ఆపడం సమంజం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పంతంగి మాధవి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పెద్దపీట







**మొదటిపేజీ తరువాయి...** ముందుగా రు.8 కోట్ల నిధులతో కమ్మదనం నుండి మదురాపూర్ మీదుగా శేరిగూడ గ్రామం వరకు బీటిరోడ్డు ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో రు.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం, రు.35 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు మంత్రి రు.50 కోట్ల చెక్కును అందించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఆర్దికంగా బలపడితే ఆ కుటుంబం ఎంతో అభివృద్ది చెందుతుందని, ప్రతి ఇంట్లో మహిళ అభ్యున్నతి దేశాభ్యున్నతికి దారి తీస్తుందన్నారు. సమాజాన్ని బాగుపరచే శక్తి మహిళలకే ఉందని అందుకే మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు రు.500కే గ్యాస్ సిలిండర్ సౌకర్యం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను కాంగ్రెస్ తీసుకువచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే బీఆర్ఎస్ కళ్ళల్లో నిప్పులు పోసుకుందన్నారు. మహిళా శక్తిని వెలికితీయడంలో భాగంగా ప్రభుత్వం 15 రకాల వ్యాపారాలను రూపొందించిందని, ఇందుకు పెట్టుబడిగా వడ్డీలేని ఋనాలను అందిస్తుందని తెలిపారు. మహిళా క్యాంటిన్లు, కుట్టుమిషన్లు, యూనిఫారమ్ తయారీ, ఈవెంట్లు, 32 జిల్లాలలో చేపల వృత్తిలో ఉన్న మహిళలకు ఆరు లక్షల మాఫీతో కూడిన పది లక్షల రుణంతో పాటు 150 బస్సులు మహిళలు నడుపుకునేందుకు ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో మహిళలు కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. వందల ఎకరాల భూమి ఉన్న భూస్వాములకు రైతు బంధు, ఉచిత విద్యుత్ ఇచ్చిన గత ప్రభుత్వం పేదల కోసం చేసిందేమి లేదన్నారు. సంక్రాంతి నుండి చౌకదర దుకాణాల్లో సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఏనాడు లేని విదంగా రేవంత్ రెడ్డి సీఎం అయిన తరువాత సావిత్రిబాయిపూలే జయంతిని మహిళా ఉపాద్యాయ దినంగా ప్రకటించారని గుర్తు చేశారు. తక్కువ సమయంలోనే వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న పేదలకు ఏడాదికి రు. 12 వేల ఆర్ధిక సహాయం అందిస్తామన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజక అభివృద్ధి కోసం అహర్నిషలు కృషిచేస్తున్నాడని, అతనికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సులోచనా కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ డైరక్టర్ కరుణాకర్, మాజీ జెడ్పిటిసిలు వెంకట్రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావన్ రెడ్డి, మాజీ మున్సిపల్‌చైర్మెన్ విశ్వం, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, మాజీ ఎంపిటిసి బార్గవ్‌కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ఎండి ఇబ్రాహిం,సుదర్శన్ గౌడ్, జిల్లెల రాంరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో స్టేషన్ ఎత్తు పెంచాలి

★ ఎల్ అండ్ టి మెట్రో సంస్థ నామిని డైరెక్టర్ ఎస్ వి ఎస్ రెడ్డి కీ వినతి

★గణేష్ ఉత్సవాల సమితి సభ్యుల విజ్ఞప్తి




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 04):పాతబస్తీ మెట్రో విస్తీర్ణలలో లాల్ దర్వాజా వద్ద మెట్రో పిల్లర్ల ఎత్తు విషయం పై శ్రద్ధ తీసుకొని వినాయకుల నిమజ్జనం దృష్టిలో పెట్టుకొని విగ్రహాలకు ఎటువంటి ఆటంకం కల్గకుండా చూడాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైల్వే విస్తరణలో భాగంగా ప్రధాన రహదారి లాల్ దర్వాజా మూడు పరికరాలలో ఏర్పడి మెట్రో స్టేషన్ వినాయక నిమజ్జనం దృష్టిలో తీసుకుని మెట్రో పిల్లర్ల ఎత్తు విషయంలో వినాయక విగ్రహాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని పిల్లర్ల ఎత్తు పెంచాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఎల్ అండ్ టి మెట్రో సంస్థ నామిని ఎస్ వి ఎస్ రెడ్డికీ వినతి పత్రం అందజేశారు. ఫలక్నామా, శాలిబండ, చార్మినార్ అఫ్జల్గంజ్, బేగం బజార్ రహదారిలో నిర్మించే మెట్రో స్టేషన్ ఎత్తు కూడా పెంచాలని ఎల్ అండ్ టి ఎస్ వి ఎస్ రెడ్డి నీ భాగ్యనగర్ గణేశు ఉత్సవ సమితి కార్యదర్శి శశిధర్ బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి, సామ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేస్తూ కోరారు.

## వైకుంఠధామాన్ని పరిశీలించిన మాజీ మంత్రి సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 04):మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద చెరువు కట్టకు అనుకొని ఉన్న స్మశాన వాటిక వైకుంఠ దామాన్ని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి శనివారం పరిశీలించారు. అక్కడ ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ.. మనిషి చివరి మజిలీ ఘట్టం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డిప్యూటీ మేయర్ మున్సిపల్ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మహిళా నాయకులు కాలనీవాసులు అభిమానులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలి : సిఐటియు నాయకులు పెంటయ్య




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 04): తమ కుటుంబాలను పక్కనబెట్టి పారిశుధ్యనిర్వాహణతో ప్రజారోగ్యపరిరక్షణకు పాటుపడుతున్న మున్సిపల్ కార్మికులందరికి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనచట్టాన్ని అమలుచేయాలని సిఐటియు నాయకులు పెంటయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు శనివారం 40 గంటల దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు పెంటయ్య హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కార్మికులు చేసిన ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం శోఛణీయమన్నారు. గతంలో ఇచ్చిన హామిని అమలుచేసి కార్మికులందరికి కనీస వేతనంగా 26వేల రూపాయలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, చిట్టిబాబు, సుధాకర్, పట్టాభి, నర్సింహ్మ,హంసమ్మ, యాదమ్మ, జయ, లక్ష్మమ్మ, సుగుణమ్మ, బాలమని,యాదమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్-2024: మేడ్చల్ జిల్లా క్రీడాకారుల అద్భుత విజయాలు

● క్రీడాకారుల కృషి జిల్లాకే గర్వకారణం ● జిల్లా కలెక్టర్ గౌతం





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 04):** జిల్లా క్రీడాకారుల కృషి జిల్లాకే గర్వకారణమని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. శనివారం జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్-2024 క్రీడా పోటీలు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు వివిధ స్థాయిల్లో విజయవంతంగా నిర్వహించిందని తెలిపారు. గ్రామపంచాయత్ స్థాయి పోటీలు 07.12.2024, 08.12.2024న, మండల స్థాయి పోటీలు 10.12.2024, 11.12.2024, 12.12.2024న, జిల్లాస్థాయి పోటీలు 16.12.2024 నుండి 21.12.2024 మరియు 27.12.2024 నుండి 02.01.2025 వరకు నిర్వహించగా, రాష్ట్రస్థాయి పోటీలు 27.12.2024 నుండి 02.01.2025 వరకు వరంగల్, హనుమకొండ, ఖమ్మం, ఎల్బీ స్టేడియం, సరూర్నగర్, మహబూబ్‌నగర్, గచ్చిబౌలి, మెదక్ ప్రాంతాల్లో జరిగాయి. జిల్లాస్థాయిలో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్స్, పాల్గొన్న ప్రతి క్రీడాకారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. అలాగే, జిల్లాస్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపారు.

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా విజయాలు :**

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు మొత్తం 117 మెడల్స్ సాధించారు. వీటిలో 37 గోల్డ్, 42 సిల్వర్, 38 బ్రాంజ్ ఉన్నాయి.

**పురస్కారాలు :**

టీమ్ గేమ్స్: మొదటి స్థానం: రూ.లు1,00,000,రెండవ స్థానం: రూ.లు 75,000,మూడవ స్థానం: రూ.లు 50,000,వ్యక్తి
గత క్రీడాంశం:మొదటి స్థానం: రూ.లు 20,000,
రెండవ స్థానం: రూ.లు 15,000,మూడవ స్థానం: రూ.లు 10,000, విజేతలందరికీ సీఎం కప్-2024తో పాటు నగదు ప్రోత్సాహకాలు అందించారు. జిల్లాకే గర్వకారణమైన ఈ విజయాలను అభినందిస్తూ కలెక్టర్ గౌతం పోట్రూ, క్రీడాకారుల కృషి జిల్లాను ప్రతిష్ఠాత్మకంగా నిలిపిందని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

*మొదటిపేజీ తరువాయి...* ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్- బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధుల ను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ...

జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్ల భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ అన్ని శాఖ ల సమన్వయము తో ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రత వారోత్స వాలపై అవగాహనా కలిపించాలని అధికారులకు సూచించారు. అధికారులందరితో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ సుధీర్,ట్రాన్స్పోర్ట్ అధికారి వెంకట్ రెడ్డి , ఈఈ రోడ్లు భవనాల శాఖ అధికారి శ్రవణ్ ప్రకాష్, డి ఏం ఆర్ టి సి అరుణ,ఎ డి మైన్స్ సత్యనారాయణ, డి ఇ ఓ రేణుక దేవి,రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమిడి జైపాల్ రెడ్డి ఆర్టీఏ సభ్యులుగా నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 04): మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆర్టీఏ (ప్రాంతీయ రవాణా అధికారి) సభ్యులుగా భీమిడి జైపాల్ రెడ్డి నియమితులయ్యారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజల్ గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి ప్రస్తుతం తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా, భీమిడి జైపాల్ రెడ్డి తన నియామకానికి మద్దతు అందించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, ఇతర జిల్లా మరియు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జైపాల్ రెడ్డి నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు మరియు స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బాధ్యతలను నిష్టతో నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానని భీమిడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి గడ్డం రమేష్ ధన్యవాదాలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న గడ్డం రమేష్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 04): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పొన్నాల్ మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్, జేబీఎస్ నుండి శామీర్ పేట వరకు మెట్రో రైల్ పొడిగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, మెట్రో రైల్ విస్తరణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండబోతుందని అభిప్రాయపడ్డారు.

# న్యూ ట్రెండ్ పావురాల బెట్టింగ్...



బాక్సులో బందీగా ఉన్న పావురాలు.





స్వాధీనం చేసుకున్న వాహనం.

*మొదటిపేజీ తరువాయి...*

దీంతో పావురాలకు ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపిన వారు తెలిపారు. వారు చెప్పే మాటలు అనుమానం కలుగడంతో పోలీసులకు సమాచా రం స్థానికులు అందించారు.

**ఘటనలో ముగ్గురు నిందితులు రిమాండ్ .....**

పరిగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... సత్యసాయి జిల్లా గోరిట్ల గ్రామానికికు చెందినట్లు తెలిపిన మునావర్, బాబు జానీ, ప్రేమ్ కుమార్ అనే వ్యక్తులు పరిగికి ఆటోలో పావురాల బాక్సులను తీసుకువచ్చిన ముగ్గురిని విచారించగా పదిమంది యజమానులు పావురాలు పోటీలో పాల్గొని ఎవరి పావురాలు ముందు వస్తయో వారు గెలిచినట్లు అని విచారంలో తెలిపినట్లు పేర్కొన్నారు. ఒక్కొక పావురం సుమారు 300 కిలోమీటర్లు ప్రయాణం చేస్తాయని పావురాల ట్రైనర్ మునవర్ తెలిపారు. దీంతో ఘటనపై పరిగి పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

## : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



*మొదటిపేజీ తరువాయి...*

శనివారం నాడు మర్పల్లి మండలంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. తుమ్మలపల్లి గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని కనీసం జీతాలు ఇవ్వలేని స్థితికి తీసుకువచ్చారని ఇచ్చిన హామీలను నెరవేరుద్దామంటే డబ్బులు లేవని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని అన్ని సంక్షేమ పథకాలను విడుదలవారీగా అందిస్తామన్నారు. సాగులో ఉన్న ప్రతి రైతుకు సంక్రాంతికి రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామన్నారు. భూమిలేని నిరుపేదలకు 12000 రూపాయలను సంక్రాంతి నాడు అందజేస్తామన్నారు. మర్పల్లి మండల అభివృద్ధికి లక్షలాది రూపాయలు మంజూరు చేశామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు ఇస్తే తమకు మాత్రం 12000 గృహాలు మంజూరు చేశారని అందరికీ గృహాలు అందిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు, రైతులకు, మహిళలకు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు చేయవలసి ఉందని విడతలవారీగా తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో మునిరోద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్ ,నాయకులు శంకరయ్య గౌడ్ ,నర్సింలు ,సీనియర్ నాయకులు గొల్ల రాములు యాదవ్, బ్లాక్ 2 అధ్యక్షులు కృష్ణారెడ్డి, రామేశ్వర్,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం లక్ష్యం

**గూడులేని ప్రతి నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు** **అభివృద్ధి, సంక్షేమం వైపు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు : రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క**



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 04): మహిళా సాధికారతకు తోడ్పాటునిచ్చి ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతిరాజ్ శాఖ, మహి ళా శిశుసంక్షేమశాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖమంత్రి సీతక్క అన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూనే మహిళాభ్యుధయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నందిగామ మండలంలో 26 కోట్ల 4 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బీటీ రహదారులకు, అభివృద్ధి పనులకు శనివారం మంత్రి సీతక్క చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చేగూరు వినాయక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంగా ముందుకు దూసుకుపోతుందన్నారు. గత బిఆర్‌ఎస్ కుటుంబ పాలనలో తెలంగాణ అతలాకుతులమైందని, 33 వేలకోట్ల ఆర్థిక భారం మోపి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి బంగారు తెలంగాణను బాదల తెలంగాణగా మార్చినట్లు ధ్వజమెత్తారు. మహిళలలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలనే ధృక్పదంతో ప్రభుత్వం వారికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. మహిళలు అంతరిక్షంలోకి, అవనిలోకి, విమానాలు నడుపుతున్నారని, మహిళలు తలుచుకుంటే దేశాన్ని మార్చి ప్రధానమంత్రి కావచ్చని కితాబిచ్చారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్, పాల విక్రయ కేంద్రాలు, కోళ్ల ఫారాలు, స్వయం సమృద్ధి దిశగా వడ్డీ లేని రుణాలను అందజేస్తుందన్నారు. మహిళా గ్రూపు పొదుపు సంఘాల వారు డబ్బులు పొదుపుగా ఖర్చుచేసి శ్రీమంతులుగా ఎదగాలన్నారు. నిరుపేద మహిళలకు ఉచిత బస్సు ఫ్రీగా ఇస్తే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక రాదాంతం సృష్టించడం దుర్మార్గమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి నిమిషం జనం కోసం పనిచేస్తున్నారని, కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని సబ్బండ వర్గాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తారన్నారు. మహిళా సంఘాలు ఏం అడిగినా మంజూరు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. చేగూరును మండలం చేయాలని మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ మంత్రికి విన్నవించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో ప్రగతి పథంలో నడిపేందుకు కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, మాజీ ఎంపిపి ప్రియాంక, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపిడిఓ సుమతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగ నర్సింహులు, జిల్లెల్ల రామ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, పసుల బుచ్చయ్య, ఎం అంజన్ గౌడ్, మంకాల శ్రీశైలం, బుయ్యని వీరేందర్, గుండాల వేణుగోపాల్, తులసి రామ్, చిందం నర్సింలు, సాలయ్య, కావలి కృష్ణ, సూక్య నాయక్, విగ్నేష్ రెడ్డి, నవీన్ గౌడ్, జంగయ్య, ఏకుల అంజయ్య, కేశమోని ఆంజనేయులు, ఆయా శాఖల అధికారులు, మహిళ సమాఖ్య సభ్యురాండ్లు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పనకు నిధులు మంజూరు హర్షణీయం

**ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో అధనపు గదుల నిర్మాణం, మరమ్మతు పనులకు రూ. 10కోట్ల 43లక్షల నిధులు మంజూరు**

**నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డిలకు కృతజ్ఞతలు : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 04): తెలంగాణ ప్రతేక రాష్ట్ర ఆవీర్భావ అనంతరం పదేండ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు కనీస వసతులకు నోచుకోకపోగా ప్రభుత్వ విద్యా సంవస్థల్లో విద్యనభ్యసించే పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ సైతం సక్రమంగా అందక ఇబ్బందులు పడ్డారని, మన ఊరు– మనబడి పథకం ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండ వేదింపులకు గురిచేసినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రజల ఆధరాభిమానాలతో తెలంగాణలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బలోపేతానికి చర్యలు చేపట్టి కోట్ల రూపాయల నిధులతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు కృషిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాడ్గుల మండలం కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ సొంత నిధులతో పాటు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 25 లక్షల రూపాయలు, మన ఊరు మనబడి పథకం ద్వారా 50 లక్షల రూపాయలు, వందేమాతరం ఫౌండేషన్ ద్వారా 20 లక్షల రూపాయలతో పాటు పలువురు ఎన్ ఆర్ ఐలు, దాతల సహకారంతో కోటి రూపాయలకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులు చెప్పట్టడం జరిగిందని తెలిపారు.మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ఎంపిపిఎస్ తో పాటు కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయం, జె.పి.నగర్, పెద్ద మాడ్గుల , నర్సాయపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతుల కల్పన, అధనపు గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నపించగా స్పందించిన ఆయన సొంత ప్రాంతంపై మమకారంతో ఆయా పాఠశాలలు, కళాశాలలో వసతుల కల్పనకు 10కోట్ల 43 లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం హర్షదాయకమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నిధుల్లో మాడ్గుల జడ్‌పిహెచ్‌ఎస్‌కు 2కోట్ల 87లక్షలు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి ఒకకోటి 76లక్షల రూపాయలు, మాడ్గుల ఎంపిపిఎస్‌కు ఒక కోటి 31లక్షల రూపాయలు, జె.పినగర్ ఎంపిపిఎస్‌కు 85 లక్షల రూపాయలు, పెద్ద మాడ్గుల ఎంపిపిఎస్‌కు 82లక్షల రూపాయలు, నర్సాయపల్లి ఎంపిపిఎస్‌కు 82లక్షల రూపాయల నిధులతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధనపు గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు సంబంధించి 2కోట్ల రూపాయల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసినట్లు ఆయన వివరించారు. పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సౌకర్యాల పెంపుకు 10కోట్ల 43 లక్షల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డిలకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు బహుమతులు




కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 04): ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస, ఒలంపియాడ్‌లో నిర్వహించి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు ఎంఈవో నర్సింహ బహుమతులు అందించారు. శుక్రవారం లేమూర్ పాఠశాలలోని మండల స్థాయిలో నిర్వహించి పోటీలు ఒలంపియాడ్‌లో ప్రథమ సాథనంలో నిలిచిన ఎం.టీనా 9 వ తరగతి రాచులూరు పాఠశాల, ద్వితీయ స్థానంలో ఎస్. జశ్వంత్ 8 తరగతి తిమ్మాపూర్ పాఠశాలు విద్యార్థులు నిలిచారు. ఉపన్యాసంలో ప్రథమ స్థానం ఎం.టీనా రాచులూరు, ద్వితీయ స్థానం హసిని, తిమ్మాపూర్, శ్రావణి, రాచులూరు పాఠశాల విద్యార్థులు నిలిచారు. ప్రతిభ కనభర్చిన విద్యార్థులు బహుమతులు అందించి అభనందించారు. కార్యక్రమంలో కన్వీనర్ ముర్తుజా, శేఖర్‌రెడ్డి, రాఘవీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాటే ఐడియా..!

**గీతదాటితే జరిమానాలే** **చించోడ్‌లో సంపూర్ణ మద్య నిషేదం** **గ్రామస్థుల మూకుమ్మడి తీర్మానం**




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 04): గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనాలనే ఉద్దేశ్యంతో ఆ గ్రామస్థులంతా ఏకమై గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తమ గ్రామం నుండి మద్యం మహమ్మారిని తరిమికొట్టడ ంతో పాటు వ్యవనాలను లేకుండా చేయాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా గ్రామస్థులంతా ఒక్కచోటకు చేరి గ్రామంలో నియమనిబందన లు రూపొందించుకుని ఏకంగా గ్రామ పంచాయితీ ఆవరణలో తీర్మాణం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడ్ గ్రామంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘుల ప్రతినిదులు శనివారం గ్రామ పంచాయితీ ఆవరణలో సమక్షమై పలు విషయాలను తీర్మాణం చేశారు. గ్రామంలో ఎలాంటి పరిస్థితుల్లో మద్యం అమ్మకాలు జరపరాదని, ఎవరైనా మద్యం అమ్మితే వారికి రు.50 వేల జరిమానా, వారి నుండి మద్యం కొన్న వారికి రు.25 వేల జరిమానా విదించాలని తీర్మానించారు. ఎవరైనా ఈ నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తే వాకిరి లక్ష రూపాయల జరిమానా విదించాల్సింగా తీర్మాణం చేసుకున్నారు. మద్యంతో పాటుగా భహరంగ ప్రదేశాలలో తాగి గొడవలకు పాల్పడే వారికి రు. 25 వేలు, పేకాట ఆడుతూ కనిపించిన వారికి రు50 వేలు జరిమానా విదించేవిదంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇక ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు మద్దతుగా ఎవరైన మద్యం పంపిణీ చేసినట్లు గుర్తిస్తే ఆ నాయకుడితో పాటుగా అతనికి సహకరించిన వ్యక్తులకు రు.5 లక్షల జరిమానా విదించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబం దించిన నిబందనలు ఆదివారం నుండి అమల్లోనికి వస్తాయని గ్రామస్థులు తెలిపారు.

# అభివృద్ధే ప్రత్యేక ఎజెండా

**– మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 04) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవతో పని చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. పనుల్లో నాణ్యతకు ప్రధాన్యత కల్పిస్తున్నట్లు వివరించారు. శనివారం మంచిరేవుల శివపురి కాలనీలో డ్రైనేజీ పైపులైన్ రూ.15 లక్షల వ్యయంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అనేక మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగార్జునరెడ్డి, రాంచందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు శ్రీధర్, గజ్జల స్రవంతికి శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 04)ః తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ఆఫీసర్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్స్ అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో అవోపా ద్వారా జరుగుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ రంగారెడ్డి జిల్లా మణికొండ ప్రాంతానికి చెందిన బొడ్డు శ్రీధర్‌ని రంగారెడ్డి జిల్లా అర్బన్ 2 అధ్యక్షుడిగా, మహిళా విభాగపు అధ్యక్షురాలిగా గజ్జల స్రవంతిని నియమిస్తూ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇరువురు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి భాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపారు.

# పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడకలు మంజూరు...

**● రూ.26 కోట్ల రూపాయలకు టెండర్లు పిలిచిన ప్రభుత్వం**

**● పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి..**

పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 04). పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడకలు మంజూరు చేసి రూ.26 కోట్ల రూపాయలకు టెండర్లు ప్రభుత్వం పిలిచిందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరిగి నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని లక్ష్యంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని 100 బేడ్ల ఆస్పత్రిగా పెంచడానికి పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కోరగా వారు స్పంచింది హాస్పిటల్ నిర్మాణానికి రూ.26 కోట్ల రూపాయలతో నిర్మాణానికి నిధులు మంజూరు చేసి టెండర్లు పిలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలో అత్యాధునిక సాంకేతికతో పర్య నియోజకవర్గ పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా హాస్పిటల్ నిర్మాణం మరియు మెరుగైన వైద్యం అందిస్తామని పేర్కోన్నారు. ఎమర్జెన్సీ మరియు తదితర సేవలు అందించడానికి అన్ని విధాలుగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా పరిగి - షాద్నగర్, పరిగి - వికారాబాద్ రోడ్లకు నాలుగు లైన్ల రోడ్లుగా మరియు గడ్సింగాపూర్ -రంగారెడ్డి పల్లి రోడ్డు డబల్ రోడ్లుగా మార్చడానికి ప్రభుత్వం రూ. 340 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు..




**విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.**

పరిగి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి 04): మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వికారాబాద్ జిల్లాలోని మండల మహిళా సమాఖ్య హాల్ నందు ఘనంగా లూయిస్ బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని, కృష్ణవేణి గారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో 7045 అందులు ఉన్నారని వారందరికీ లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి సంవత్సరం జనవరి 4వ తేదీన లూయిస్ బ్రెయిలీ జన్మదిన కార్యక్రమం జరుపుకుంటామని అతను అందులు అందరికీ ఆదర్శప్రాయుడని అలాగే అతను చిన్న వయసులో ఒక మేకు తన కంటిలో గుచ్చుకోవడం వల్ల తన కండ్లు పోగొట్టుకోవడం జరిగింది కానీ అతను ఎన్నో రకాల బాధలు అనుభవించి అందుల కోసం ఒక ప్రత్యేకమైన ఆరు చుక్కల లిపిని కనుక్కొని వారు కూడా సమాజంలో అందరిలాగా చదువుకునే అవకాశం ఈ లిపి ద్వారా అందించాడు కాబట్టి అతను గొప్ప వ్యక్తి అని అలాగే ఒక శాఖ ద్వారా అందులకు రెండు లాప్టాప్



లు, మరియు 4 స్మార్ట్ కేన్స్, అలాగే ఇద్దరికీ వివాహ ప్రోత్సాహ బహుమతి 23-24 సంవత్సరంలో అందులకు ఇవ్వటం జరిగింది.అలాగే మరొక జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డిపిఎం రామ్మూర్తి మాట్లాడుతూ...
లూయిస్ బ్రెయిలీ అందులను తన లిపి ద్వారా గొప్ప స్థానాల్లో నిలబెట్టాడు అలాగే ప్రతి సంవత్సరం అతను చేసిన పనుల ద్వారా పంచం ప్రపంచం మొత్తం అతని జయంతి వేడుకలు జరపడం జరుగుతుంది. మా యొక్క డిపార్ట్మెంట్ తరఫున దివ్యాంగులకు అనగా అందులకు పెన్షన్ అందిస్తున్నాము అలాగే సదరన్ క్యాంపులు నిర్వహిస్తున్నాము అని జన్మదిన శుభాకాంక్షలు అందరికీ తెలిపాడుఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు అనగా మర్పల్లి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రవీణ, పరిగి ఆఫీసర్ మెహర్ ఉన్నిసా, వికారాబాద్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వరమ్మ, తా తాండూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కాంతారావు అలాగే ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వెంకటేష్ సూపర్వైజర్స్ మహిళా సాధికారత కేంద్రం బృందం, డి డబ్ల్యూ స్టాఫ్ అలాగే జిల్లాలోని అందులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులే...

**● ఘనంగా ఎంఈఓ హరిశ్చందర్ వీడ్కోలు**

**● పాల్గొన్న ఉపాధ్యాయులు - ప్రజాప్రతినిధులు**

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 04): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ హరిశ్చందర్ నడిపారని మాజీ ఎంపీపీ మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యాలు ఉపాధ్యాయుల కవి గానాలతో అంగరంగ వైభవంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయన లక్ష్యంగా పనిచేశారని కొనియాడారు. విద్యావేత్త సంఘసంస్కర్త అంబేద్కర్ వాదిగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాడని అన్నారు. అనంతరం ఎంఈఓ సాయి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రయోజకులు కావాలంటే ఉత్తమ ఫలితాలు అందించాలని ఆయన ద్వారా తెలుసుకున్నానని అన్నారు. ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో విద్యా వ్యవస్థలో ఈ మండలాన్ని ముందు వరసలో ఉంచుతానని తెలిపారు. వారు ఎక్కడ ఉన్న కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని



ఎంఈఓ హరిశ్చందర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వీడ్కోలు అందుకున్న ఎంఈఓ హరిశ్చందర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత ఎంపీటీసీలు సర్పంచుల ప్రోత్సాహకంతో పాఠశాలలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతోనే ఇన్ని రోజులు ఇక్కడ పనిచేయడం జరిగిందని అన్నారు. ఎక్కడ పనిచేసిన వృత్తి ధర్మాన్ని మరవరాదని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటారు వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమం ఉపాధ్యాయుల సంక్షేమం ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాండు, పిఆర్టియు అధ్యక్షులు ఆర్ఎం ప్రసాద్, అధ్యక్షులు శివకుమార్, జిఎస్ ప్రవీణ్ కుమార్, మహేందర్ రెడ్డి, మహిపాల్, అంజయ్య, జిహెచ్ఎంలు రత్న, పుష్ప, జాంగిర్, వెంకటేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదిల్, సిహెచ్ నరసింహ, బాలమణి, తాజుద్దీన్ రవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**● ఆలయ ఛైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరి**



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ ఉమామహేశ్వరి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 04):
మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని ప్రాచీన శ్రీ అక్కన్న మాదన్న శ్రీ విష్ణు శివాలయంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ఛైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరి కోరారు.ఈ సందర్భంగా శనివారం ఉత్సవాల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి మహత్యాన్ని తెలియజేస్తూ భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించేందుకు ఈ ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాలతో పాటు హైదరాబాద్ నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారి కోసం అన్ని తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

## లూయిస్ బ్రెయిలి కృషి స్ఫూర్తిదాయకం

**● జిల్లా సంక్షేమ అధికారిణి కె.స్వర్ణ లత**

**● ఘనంగా లూయిస్ బ్రెయిలి జయంతి వేడుకలు**




షామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 04): లూయిస్ బ్రెయిలి జయంతిని పురస్కరించుకుని మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా సంక్షేమ అధికారి కె. స్వర్ణలత నేతృత్వం వహించారు.జయంతి సందర్భంగా లూయిస్ బ్రెయిలి సేవలను స్మరించుకుంటూ, దివ్యాంగుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు చేయడం జరిగింది.జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలి కృషి ప్రత్యేక అవసరాలు ఉన్న వారికి స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమం వారికి నూతన ఆశా కిరణంగా నిలుస్తుంది అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారి, డీపీఎం సురేఖ, మమత భాయ్ (ఎంపీడీవో), శ్రీనాథ్ (షామీర్ పేట్ సిఐ), డి. వేణు (జీహెచ్ఎం షామీర్ పేట్) పాల్గొన్నారు. మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల శాఖ సిబ్బంది కూడా చురుకుగా పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**● బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రాంరెడ్డి ● జిల్లా దిశా కమిటీ అడ్వైజర్ మెంబర్ డాక్టర్ జానకిరాం చౌహాన్**



**పాఠశాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకుంటున్న బిజెపి నాయకులు**

కుల్కచర్ల మేజర్ న్యూస్( జనవరి04):
కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ హాస్టల్లో సమస్యలను పరిష్కరించే అధికారులు చొరవ చూపాలని వికారాబాద్ జిల్లా దిశా కమిటీ అడ్వైజర్ మెంబర్ జానకిరాంచౌహన్ బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రాంరెడ్డి అన్నారు.

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను వారు సందర్శించి విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులతో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీని హాస్టల్లో రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యానికి గురిచేస్తుందని కస్తూరిబా గాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పురస్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం, మహిపాల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మన్మరి హై స్కూల్ విద్యార్థులకు హాకెట్ గ్రూప్ స్పోర్ట్స్ డ్రెస్సెస్,నోట్ బుక్స్ పంపిణీ

▶▶ మన్మరి గ్రామవాసి పుల్లన్నగారి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో 50 వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సెస్ నోట్ బుక్స్ అందజేత

▶▶ హాజరైన హ్యాకెట్ గ్రూప్ ఎంప్లాయిస్ సాయి ప్రదీప్, రాజేందర్ రెడ్డి యశస్విని, సంతోష్, లక్ష్మీ,సౌమ్య






షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 04 ) : షాబాద్ మండల్ మన్మరి గ్రామంలోని హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా చూడాలన్నదే తన సంకల్పంగా కంపెనీ యాజమాన్యాన్ని ఒప్పించి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతికి ప్రతిక్షణం పాటుపడుతూ అటు ఉపాధ్యాయులకు విద్య పట్ల ప్రెజర్ చేస్తూ ఇటు విద్యార్థిని విద్యార్థులకు సలహా సూచనలు ఇస్తూ,హై స్కూల్ సమస్యలకు తన వంతు సహాయంగా గతంలో స్కూల్ పెయింటింగ్ బెంచీలు, సమకూర్చడంలో తన తోటి ఉద్యోగుల సహకారంతో పని పూర్తి చేయడం జరిగింది. అదేవిధంగా మౌలిక వసతులు లేనటువంటి హై స్కూల్ ప్రైమరీ స్కూల్లకు తన సొంత ఖర్చులతో మౌలిక వసతులు కల్పించి. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆశిస్తు 50వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సెస్, నోట్ బుక్ పెన్సిల్స్ డొనేషన్ చేసిన హ్యాకేట్ గ్రూప్ సాఫ్ట్వేర్ కంపనీ ఈ సందర్భంగా హెచ్ఎం బసప్ప మాట్లాడుతూ మన్మరి ప్రభుత్వ పాఠశాలలో చదివానన్న చిన్న జ్ఞాపకంతో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల యోగక్షేమాలు ప్రతిక్షణం కనుక్కుంటూ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే స్పందించి తీర్చేటటువంటి గొప్ప వ్యక్తి రాజేందర్ రెడ్డి అని అన్నారు. ఈయన గతంలో స్కూల్ పెయింటింగ్ బెంచీలు మౌలిక వసతులు తదితర పనులను తన ఫ్రెండ్స్ సహకారంతో పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా తాను ఉద్యోగం చేసే కంపెనీ సహకారంతో 50,000వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సెస్ నోట్బుక్స్ అందించడం గొప్ప విషయం అని అన్నారు. ఇంకా భవిష్యత్తులో కూడా ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తామని మంచి మనసుతో వాటిని తీర్చాలని అన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి పని చేయడానికి నేనెప్పుడూ వెనకాడబోనని మంచి పని చేస్తున్నప్పుడు నా ఫ్రెండ్స్ మా కంపెనీ స్టాప్ సహకారం నాకు వంద శాతం ఉంటుందని అన్నారు. నేనొక మంచి పని గురించి వారితో ఆలోచన చేసినప్పుడు వెంటనే పాజిటివ్ గా స్పందించి నా ఆలోచనకు బలం చేకూరుస్తారని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే నా ఫ్రెండ్స్ కంపెనీ స్టాఫ్ సహకారంతో ఆ సమస్యలను వెంటనే తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకెట్ గ్రూప్ కంపెనీ స్టాప్ రాజేందర్ రెడ్డి, సాయి ప్రదీప్,సంతోష్, లక్ష్మీ,యశస్విని, సౌమ్య, స్కూల్ స్టాప్ హెచ్ఎం బసప్ప, చంద్రయ్య, అంబర్ సింగ్, పరమేష్, ఆంజనేయులు, లలిత కుమారి, అనురాధ రెడ్డి, జర్నలిస్ట్ మురళి,వెంకటమ్మ, విద్యార్థిని విద్యార్థులు వెంకటయ్య ఆండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి4) : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేవెళ్ల మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్.పురన్‌దాస్, జిల్లా కార్యదర్శి మహ్మద్ అక్బర్‌తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో మంచి అనుభవం కలిగిన విషయ నిపుణులు ఉన్నారని, వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి పేద పిల్లలకు గుణాత్మక విద్యనందించడం సాధ్యమవుతుందన్నారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ తమ పాఠశాలలోని విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. తమ సంఘం హక్కుల కోసం ఎంతగానైతే పోరాడుతుందో, అంతే బాధ్యతతో కూడా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పడాల ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిరణ్‌మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, కోశాధికారి చాకలి కృష్ణ, మండల సభ్యులు వీరయ్య, యాదగిరి, మధుకర్, పాండ్యా, అక్షయ్, పావనిలత, రవీందర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించిన స్వచ్ఛంద సంస్థ



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 04): డల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల నేదునూరు, గూడూరు, బాలికల పాఠశాలకు చెందిన 10 మంది చొప్పున విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున అందించారు. ట్రస్ట్ మేనేజర్ బాలకృష్ణ, డెలవరీ మేనేజర్ శిరీషలు మాట్లాడుతూ... చదవుకు పేదకరికం కులం, మతం అడ్డుకాదని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు అదిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, డాక్టర్ ఎండి.బషీర్, మాలవిక, ఎండి అయూబ మృణాళిని, జయసింహరెడ్డి, ఓకారం, ఎల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధం

★ సి ఐ టి యు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 04):మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీ ఐ టీ యూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు కార్మికులతో కలిసి దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ మాట్లాడుతూ... కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ ఎమ్ ఆర్, ఫిక్స్ డ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది నందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. అదేవిధంగా రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ.26,000/- లుగా నిర్ణయించాలని పేర్కొన్నారు. ఆలోపు ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000/- ల వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈ ఎస్ ఐ, పీ ఎఫ్ లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని అన్నారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులను మరియు లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి క్రమం తప్పకుండా ప్రతి నెల ఇవ్వాలని, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం, ఆదివారం 48 గంటల పాటు మున్సిపాలిటీల ముందు దీక్షలు పూనుకున్నారు. జనవరి 6వ తేదీన కలెక్టరేట్ ముట్టడికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు దాసరి బాబు ,శేఖర్ యాదవ్ మున్సిపల్ కార్మికులు భారతమ్మ,అంజూర యాదమ్మ, యాదగిరి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి శుభాకాంక్షలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 04): నిజామాబాద్ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను శనివారం కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరమ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ గ్రామపంచాయతిల మాజీ సర్పంచులు ఆమెను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, పలువురు సర్పంచులు తమకు రావాల్సిన పెండింగ్ బిల్లుల గురించి ఎమ్మెల్సీ కవితకు వివరించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ కవితను సత్కరించినవారిలో తాజా మాజీ సర్పంచులు సత్యనారాయణ, రాజిరెడ్డి, శారద, రమేష్ యాదవ్, యాదిరెడ్డి, శ్రీను నాయక్, పెద్దపల్లి రమేష్ తదితరులున్నట్లు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు.

# రాష్ట్ర మంత్రి సీతక్కకు చంద్రాయన్‌గూడలో ఘనస్వాగతం

## మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన మాజీ ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 04): నందిగామ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతిరాజ్‌శాఖ, గ్రామీణ నీటిపారుదలశాఖ, శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్కకు నందిగామ మండలం చంద్రాయన్‌గూడలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి మండలానికి విచ్చేసిన మంత్రికి మాజీ ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్దసంఖ్యలో ఎదురేగి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి స్వాగతించారు. ఈ సందర్భంగా అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, వెంకమ్మగూడ, చేగూరు గ్రామాలలో దారి పొడుగునా మహిళలు హారతులిచ్చి సీతక్కకు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సింహులు, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, జిల్లెల్ల రామ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, నాయకులు నర్సింహులు, సుధాకర్ రెడ్డి, మంకాల శ్రీశైలం, సీతారాం, అన్వర్ పాషా, వీరేందర్ గౌడ్, కావలి కృష్ణ, సుక్య నాయక్, పిట్టల రాములు, ఏకుల అంజయ్య, బొమ్మగల్ల నర్సింహులు, కేశమోని రామచంద్రి, గుండాల వేణుగోపాల్, విగ్నేష్ రెడ్డి, జింకల జంగయ్య, ఎం అంజన్ గౌడ్, జట్ట శ్రీశైలం, సాములయ్య, రాయికల్ శ్రీనివాస్, నవపేట్ రవీందర్ గౌడ్, ఎర్రగారి రమేష్, రాజ శేఖర్, రాజు, కె.పాండు, జి.నవీన్ గౌడ్, దర్శన్,టీ.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ

**పూర్వ విద్యార్థుల సంఘం ఇంటర్మీడియట్ మిత్రబృందం కన్వీనర్ ఈ.వెంకటేష్ గౌడ్...**

**పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 04) :**
ఇంటర్మీడియట్ 1996–98 బ్యాచ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల– పరిగి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పరిగి మండలం సాలిప్పల బాట తండా ప్రాథమిక పాఠశాల 48 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఇంటర్మీడియట్ మిత్రబృందం కన్వీనర్ ఈ. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మా మిత్రబృందం ఆధ్వర్యంలో సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.పేద విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు కొన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు మిత్రబృందం అన్నివిధాలుగా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరిగి ఎంఈఓ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంత్



విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు.

రావ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్, ఉపాధ్యాయులు ఖదీర్,పరిగి మండల పిఆర్టీటీయూ అధ్యక్షులు డి. బుగ్గయ్య, ఉపాధ్యాయులు నర్సిములు గౌడ్, జాంప్ల, ఇంటర్మీడియట్ మిత్ర బృందం సభ్యులు యూసుఫ్ అలీ, గౌస్ పాషా, కృష్ణ, సాయిలయ్య, సతీష్, మోహన్, శ్రీశైలం పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన రాష్ట్ర మాజీ సర్పంచులు

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 04)ః వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సర్పంచ్లకు పదిహేను కోట్ల రూపాయలకు పైగా పెండింగ్ బిల్లులు రావలిసిన ఉందని సర్పంచ్ ల సంగం నాయకులు కె. రాజిరెడ్డి ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితకు వివరించారు. ఎమ్మెల్సి కవిత నివాసం లో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సర్పంచుల ఐకాస నాయకులు నర్సింహ రెడ్డి కరుణాకర్ రెడ్డి యాదగిరి ప్రణీల్ తో కలిసి కవిత ను కలిశారు. ఈ సందర్భంగామాజీ సర్పంచ్ లకు రావలిసిన పెండింగ్ బిల్లులు స్థానిక సంస్థలకు జరుగుతున్న జాప్యం గ్రామాల్లో కనీస వసతుల కల్పన వంటి వాటి పై జరిగిన చర్చాలో వికారాబాద్ జిల్లా నుంచి రాజిరెడ్డి పాల్గొని జిల్లా వ్యాప్తంగా సర్పంచ్ లకు రావలిసిన పెండింగ్ బిల్స్ వివరాలు చెప్పారు.గ్రామాల్లో సర్పంచ్ లు చేసిన పనులకు జనరేట్ అయిన చెక్స్ ట్రెసరిల్లో పెండింగ్ ఉన్నాయని పనులు పూర్తయినా వాటి ఏంబీ బుక్స్ రికార్డ్స్ మ్యాన్యూవల్ బిల్స్ ఉపాధి హామిలో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు పాఠశాల ల ప్రహరీలు క్రీడా మైదానలా బిల్స్ ఇలాంటి పనుల బిల్లులు పెండింగ్ ఉండడం వల్ల మాజీ సర్పంచ్ లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అని రాజిరెడ్డి ఎమ్మెల్సి కవిత దృష్టికి తెచ్చారు. కరోనా సమయంలో రాష్ట్ర కేంద్ర నిధులు




గ్రామపంచాయతి లకు రాలేదు అని రాష్ట్రము లో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం కూడా సర్పంచులు పని చేసిన సమయములో కూడా మూడు నెలల నెల వారి గ్రాంట్స్ రిలీస్ చేయలేదు అని దింతో చట్ట పరంగా మండలి లో ఈ అంశం పై గట్టిగా మాట్లాడాలని కోరినట్లు రాజిరెడ్డి తెలిపారు.

# ఎంత చదివిన గుర్తుకు రావడం లేదని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 04)ః ఓ విద్యార్థిని ఇంట్లో బాత్రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన తుర్క పల్లి జీనోమ్ వాల్యూ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.....శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామంలోని ఉమా శంకర్ రైస్ మిల్లులో నాగ వెంకట రమణ, లక్ష్మీలు పనిచేస్తుండగా వారి కూతురు తేజస్విని సాయి దుర్గా లక్ష్మి (16) స్థానిక విజేత టెక్నో స్కూల్లో పదవ తరగతి చదువుతుంది. తాను ఎంత చదివినా గుర్తుండడం లేదని, తనకు చదువు రావడంలేదని ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురైంది. దీంతో తన స్కూల్ నోట్ బుక్ లో ఒక సూసైడ్ నోట్ (ఏంటి రా బాబు నా జీవితం పిచ్చి లేపిస్తుంది ఏమి రావు ఎప్పుడు చూడు తినడం పడుకోవడం ఏంటి నా లైఫ్ అస్సలు నాకు నిజంగానే ఏమీ రావా ఏంటి అసలు నా లైఫ్ మొత్తం ఇలానే ఉంటుందా నాకు అంటూ ఎవరూ లేరా నా జీవితం చచ్చిపోవాలనిపిస్తుంది) అని రాసి ఇంట్లోని బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఉదయాన్నే తల్లి లేచి బాత్రూం



లోకి వెళ్లి చూడగా చీరతో ఉరివేసుకొని వేలాడుతున్న తేజస్విని చూసి వెంటనే కుటుంబీకులకు, పోలీసులకు తెలియజేసింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచానామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు. ఉరివేసుకొని వేలాడుతున్న తేజస్విని చూసి వెంటనే కుటుంబీకులకు, పోలీసులకు తెలియజేసింది సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచానామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

# పింఛన్ పేరుతో వృద్ధురాలు వేలి ముద్రలను తీసుకొని భూవివాదాలకు వాడుతున్న జిడిఎస్ తులశమ్మ

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 04)ః పింఛన్ పేరుతో వృద్ధురాలును జిడిఎస్ తులశమ్మ మోసం చేసిన ఘటన చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.పింఛన్ ఇస్తామని తులశమ్మ, జైపాల్ రెడ్డి జోగు లక్ష్మమ్మ వయసు 69 సంవత్సరాల నిరక్షరాసురాలైన ఆమెను వేలిముద్రలను బాండ్ పేపర్ల పై,వైట్ పేపర్ల పై తీసుకొని భూమి వివాదాల కోసం ఉపయోగించడానికి తనకు సంబంధించిన వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకుని అట్టి వేలిముద్రలను ఉపయోగించడానికి ప్రయత్నం చేశారు.ఇట్టి విషయం లక్ష్మమ్మ నివాసనికి వెళ్లి కుటుంబ సభ్యులతో చెప్పడంతో జోగు వెంకటమ్మ తులశమ్మ ,జైపాల్ రెడ్డి దగ్గరికి వెళ్లి అడగగా సమాధానం చెప్పకపోవడంతో పాటు వెంకటమ్మను, లక్ష్మమ్మను కులం పేరుతో దూషిస్తూ దుర్భషలడరు. అంతేకాకుండా వృద్ధులకు, వికలాంగులకు పింఛన్ డబ్బులు సమయానికి ఇవ్వకపోగా డబ్బుల కోసం వచ్చిన వృద్ధులతో అసభ్యకరంగా మాట్లాడడం జరుగుతుందన్నారు. తన సొంత ఇంటిలోనే పింఛన్ డబ్బులు ఇస్తుందన్నారు. ఒకే నెలలో రెండు మూడు నెలల పింఛన్ డబ్బులు ఇచ్చి అందులో నుండి సగం



తీసుకుంటుందని వాపోతున్నారు.ఇప్పటికైనాపై అధికారులు స్పందించి మాకు న్యాయం చెయ్యాలని బాధితులు కోరుతున్నారు.

## నాగారం గ్రామంలో బిఎస్ఎన్ఎల్
# టవర్ ఏర్పాటుకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం.

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 04)ః చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండల పరిదిలోని నాగారం గ్రామంలో శనివారం బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ దెబ్బకు ఇతర నెట్వర్క్ లు దిగివచ్చాయని ఆయన ఉన్నారు.జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యుడు వడ్ల నందు, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, ఎంపీడీవో నర్సింలు, బిఎస్ఎన్ఎల్ అధికారులు,నాయకులు రాజు నాయక్, భారతీయ జనతా పార్టీ రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి, మండల స్థాయి సీనియర్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ఎపిఎం, సిసిలకు శిక్షణ కార్యక్రమం




వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 04)ః సిఈఓ సర్ఫ్ తెలంగాణ గారి ఆదేశానుసారం ఎంఎసిఎస్ 1995 చట్టం క్రింద రిజిస్ట్రేషన్ కాబడిన మహిళా సమాఖ్యలు తమ బైలా నందు సవరణలు చేసుకున్న నిమిత్తం ఇట్టి ఉపవిధులు నిబంధనవళి పై జిల్లాస్థాయిలో అందరూ ఎపిఎం, సిసిలకు శిక్షణ ఇచ్చారు. వికారాబాద్, తాండూర్, పరిగి క్లస్టర్ సిబ్బందికి జనవరి 7,8,9 2025 తేదీలలో శిక్షణలో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మండలం నుండి ఇద్దరు సీసీలను ఎంపిక చేసి జిల్లా సమైక్య భవనం, ఐడిఓసి నందు శిక్షణ ప్రారంభించారు. ఈ శిక్షణకు జిల్లా గ్రామీణాభివృద్ధి కారి, అడిషనల్ డిఆర్‌డిఓ, డిఆర్‌డిఎ తదితరులు హాజరైనారు.



## పాఠశాలను సందర్శించిన హరే రామ, హరే క్రిష్ణ ఫౌండేషన్ ప్రతినిధి



**బొంరాస్‌పేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన ఫౌండేషన్ ప్రతినిధి రాజేశ్**

బొంరాస్‌పేట్, జనవరి 4 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను హరే రామ, హరే క్రిష్ణ ఫౌండేషన్ ప్రతినిధి రాజేశ్ శనివారం సందర్శించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అల్పాహారాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం అభినందనీయం అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని తెలిపారు.

# రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించడం ప్రతిఒక్కరి బాధ్యత

● మంత్రి పొన్నం ప్రభాకర్

● ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యంతో కార్యాచరణ

● మేడ్చల్ కలెక్టర్ గౌతం పోట్రూ






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 04)**ః రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం హైదరాబాద్‌లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ కలెక్టరేట్ నుండి కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ రాధికా గుప్తా లు ఇతర అధికారులతో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల ర్యాలీలు, పోటీ పరీక్షల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని, హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక ప్రచారం చేపట్టి అవసరమైన వారికి హెల్మెట్లు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. 75% ప్రమాదాలు డ్రైవర్ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని గుర్తు చేస్తూ, డ్రైవర్ అవగాహనపై దృష్టి పెట్టాలని, మహిళా ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తేవాలని సూచించారు. అదనంగా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్ చార్జీల సవరణ, ఆహార నాణ్యతపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ..

ప్రజల భాగస్వామ్యం రోడ్డు భద్రత ప్రమాణాల అమలులో కీలకమని, విద్యార్థుల ర్యాలీలు, హెల్మెట్ వినియోగంపై ప్రచారాలు ప్రమాదాలను తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలతో పాటు డ్రైవర్‌లు, ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు.ఈ సమీక్షలో జిల్లా రోడ్లు-భవనాల శాఖ ఈఈ శ్రీనివాస్, రవాణా శాఖ అధికారి రఘునందన్ గౌడ్,ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏఎంసీ చైర్మన్ బొమ్మల పల్లి


రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏఎంసీ చైర్మన్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 04)ః తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మల పల్లి నర్సిములు యాదవ్ శనివారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసం లో మర్యాద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, జేబీఎస్ నుండి శామీర్ పేట వరకు మెట్రో రైలు మార్గం విస్తరించినందుకుగాను మేడ్చల్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కలిసిన వారిలో నాయకులు శశిధర్ రెడ్డి, యూసఫ్, కీసరి నరసింహులు, రాజేంద్రప్రసాద్, జెర్రి పోతుల నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు కీసరి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

● ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు లక్షల రూపాయలు మంజూరు

: కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 04): ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఆధునిక వైద్యానికి నోచుకోని నిరుపేదలందరికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లు మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల పేదలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సహకారంతో నల్లజెర్వు గ్రామానికి చెందిన కెంచ వెంకటమ్మకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 18వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేసినట్లు తెలిపారు. అంతకుముందు నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు నవీన్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, నల్లజెర్వు మాజీ వార్డుసభ్యులు, నాయకులు శ్రీశైలం, వెంకటయ్య, కృష్ణ, శివగౌడ్, కట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నట్లు నవీన్‌గౌడ్ వివరించారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తా...

● తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 04)ః పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సభాపతి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే, కొత్తగా నూతన పథకాలను తీసుకువస్తూ ప్రజల సంక్షేమ, అభివృద్ధి దిశగా ప్రభుత్వ పని చేస్తున్నట్లు సభాపతి తెలిపారు. రైతు భరోసాలో భాగంగా పరిమితి లేకుండా సాగు చేసే ప్రతి భూమికి సంక్రాంతి నుండి రైతు భరోసాను వర్తింప చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ కార్డు ఉన్న లబ్ధిదారులకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందజేయనున్నట్లు సభాపతి తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గానికి 12 వేల ఇండ్లు మంజూరు అయ్యాయని, మరో విడతలో కూడా ఇంకా ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం గావించి అందజేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వంపైన, మాపైన ప్రజల ఆశీస్సులు, దేవుని దీవెనలు ఉండేలా ప్రార్థించాలని సభాపతి కోరారు. ముందుగా మార్కెట్ కమిటీ భవన ఆవరణలో 70 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు ప్రారంభోత్సవం గావించారు. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన మరమ్మతులు, మార్కెట్ యార్డులో షెడ్ లకు, కార్యాలయానికి విద్యుద్దీకరణ మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు. ముందుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు సభాపతి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సిబ్బంది సభాపతికి నాగలిని బహుకరించారు. ఈ కార్యక్రమం లో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ పర్సన్ ఇంచార్జ్ ఎండి రియాజ్, కార్యదర్శి ఎండి ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# దోమలతో మణికొండ బెంబెలు.. పట్టించుకొని అధికారులు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 04)ః మణికొండ లోని ఎక్కడ చూసిన దోమలు స్వైర విహారం చేస్తున్నాయని బొమ్ము ఉపేంద్రనాద్‌రెడ్డి అన్నారు. దోమల బెడద నుండి స్థానికులను కాపాడాలని మణికొండ మున్సిపల్‌లోని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుల ఆద్వర్యంలో శనివారం నెక్నాంపూర్ చింతచెట్టు సర్కిల్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించి అక్కడినుండి మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయం వరకు నడుస్తూ ర్యాలిగా మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ది సిటిజన్ కౌన్సిల్ ఉప కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాద్‌రెడ్డి మాట్లాడుతూ...

మణికొండలోని నెక్నాంపూర్, పుప్పాలగూడా పరిసర ప్రాంతాలలో దోమలు ఎక్కువగా ఉన్నాయని వాటి వల్ల అనేక రోగాల భారిన పిల్లలు, పెద్దలు పడుతున్నారని, అలాగే రోడ్లు, ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్ పద్మారావు, నవీన్‌కుమార్, ప్రసాద్, గణపతిరాజు, జాఫర్, విజయ్‌భాస్కర్,సుజాత, స్వప్న, రాధిక, రూపా, అనితా, విజయలక్ష్మీ, కాలనీల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందెలక్ష్మణ్‌రావు, కార్యదర్శి ఆరిఫ్, కార్యవర్గ సభ్యులు బొడ్డు శ్రీధర్, స్థానిక నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, గుట్టమీద నరేందర్, రాజేంద్రప్రసాద్, మాల్యాద్రి నాయుడు, బుద్దొలుబాబు, కిరణ్, షేక్ ఆరిఫ్, విఠల్, భాను, రేఖ, మంజూ తదితరులు పాల్గొన్నారు.




# శివగంగ ఆలయ కమిటీ చైర్మన్‌గా అల్లే కుమార్


శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 4): మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి రాజేశ్వర స్వామి దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ గా మహేశ్వరం పట్టణానికి చెందిన అల్లే కుమార్ ఎన్నికైనట్లు ఆలయ కమిటీ తెలిపింది. శనివారం శ్రీ శివగంగ దేవాలయ ప్రాంగాణంలో మహేశ్వరం నియోజ క వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియామ క పత్రాన్ని అందుకున్నారు. ఆలయ కమిటీ డైరెక్టర్లుగా వగ్గు శంకర్, ఏపూరి సాయిలు, పెయ్యాల సువర్ణ, గద్దగూటి నరేష్,మోదిని రాకేష్,పోతర్ల తిరుపతయ్య యాదవ్,కనగట్ల శ్రీశైలంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి ,కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి రెడ్డి,మాజీ ఎంపీపీ సునీతఆంధ్య, ఏనుగు జంగారెడ్డి,దోమ శ్రీనివాస్‌రెడ్డి, రఘుపతి, ఆవుల యాదయ్య,కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన కృష్ణంరాజు



విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్న యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు

కొడంగల్, జనవరి 4 (మేజర్ న్యూస్): రోడ్డు ప్రమాదానికి గురైన విద్యార్థికి యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు ఆర్థిక సహాయం అందించారు. కొడంగల్ మండలంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి మురారి ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. నిరుపేద కుటుంబం కావడంతో కృష్ణంరాజు తన వంతుగా శనివారం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పకీరప్ప, నర్సిములు, నాగప్ప, కిష్టప్ప, అంజి, నర్సిములు, రమేశ్, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్‌లో ఉర్సు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



కొడంగల్, జనవరి 4 (మేజర్ న్యూస్): అజ్మీర్‌లో హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ ఉర్సు సందర్భంగా మైనారిటీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శనివారం స్థానిక మక్కా మస్జీద్‌లో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. 813వ ఉర్సు ఉత్సవాల్లో సమర్పించేందుకు చాదర్‌ను అజ్మీర్ షరీఫ్ దర్గాకు పంపించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇసాక్‌పాష, సయ్యద్ ఖైరత్‌అలీ ఖాద్రి, అబ్దుల్ జబ్బార్, రహమత్‌ఖాన్, అబ్దుల్‌ఖాదర్, సయ్యద్ అర్షద్, మొహ్మద్ సిరాజుద్దీన్, అహ్మద్‌ఖాన్, మొహ్మద్ అమేర్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో జరిగిన వివిధ ప్రోగ్రామ్స్‌లల్లో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### ● బీజేపీ నేతలతో కలిసి పాల్గొన్న ఎంపీ

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 04): తాండూరు పట్టణంలో శనివారం నాడు జరిగిన వివిధ కార్యక్రమాలల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన ఉప్పరి రమేష్ తోపాటు పలువురు నేతలతో కలిసి ఆయన వివిధ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన ఆటో మొబైల్స్ ప్యూర్ ఎలక్ట్రిక్ వాహనాల షో రూమ్ ను సందర్శించి వాహనాలను పరిశీలించి ఓ ఎలక్ట్రిక్ వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలం తోపాటు పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించని వాహనాలను వాడడం రోజురోజుకు పెరిగిపోతున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు రమేష్,నాగరం మల్లేశం,గాజుల శాంతు,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ చౌడాపూర్ మండల శాఖ క్యాలెండరు ఆవిష్కరణ




చౌడాపూర్, మేజర్ న్యూస్ ( జనవరి 04): చౌడాపూర్ మండల పరిధిలోని మండల విద్యా వనరుల కేంద్రంలో పిఆర్‌టియుటిఎస్ సంఘ సభ్యులు, అధ్యక్షుడు గులామ్ ఆధ్వర్యంలో మండల శాఖ క్యాలండర్ ను మండల విద్యాధికారి రామచందర్, తహసిల్దార్ ప్రభులు చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు సంఘానికి పట్టుకొమ్మలుగా ఉంటూ వారి సమస్యలను తీర్చడంలో పిఆర్టియు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లింగప్ప, మరికల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ,పి ఆర్ టి యు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జనవరి, 04):
పోచారం మున్సిపాలిటీ ప్రతాప్ సింగారంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మార్నింగ్ వాక్‌లో భాగంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి పర్యటించి బ్రిడ్జ్‌పై పడిన గుంతలను పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సీఎం రేవంత్‌ని కలసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 04) : మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణు గోపాల్ ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని శనివారం కలసిన మార్కెట్ కమిటీ సభ్యులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల్లో నేటికీ ఆయుర్వేద వైద్యంపై ఆసక్తి

### ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 04): ప్రజల్లో ఆయుర్వేద వైద్య విధాన పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ కేంద్రంలో దశామృత నిర్గుండి కషాయం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పావని హాజరై మాట్లాడారు... కరోన మందు కనిపెట్టిన ఆయుర్వేద పారంపర్య వైద్యుడు ఆనందయ్య లాంటివారు పట్టణ కేంద్రంలో ఆయుర్వేద వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆయుర్వేద వైద్యంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం సిద్ధించడం కోసం ప్రతి ఆదివారం ఉచితంగా పంపిణీ చేసే దశామృత నిర్గుండి కషాయం తయారుచేసిన సింహాచలం లక్ష్మణస్వామిని అభినందించారు. ఆయుర్వేద వైద్యంపై ప్రజల్లో అచంచలమైన విశ్వాసం ఉండటంతో అనేకమంది ఆయుర్వేద వైద్యాన్ని నేటికి ఉపయోగిస్తున్నారని, ఆయుర్వేద వైద్య చికిత్సద్వారా నొప్పి లేకుండా అనేక రుగ్మతలను నయం చేసే విధానాలు ఉన్నాయన్నారు. రోగులకు ఎలాంటి



ఇబ్బందులు కలవకుండా సేవలు అందించాలని అగస్త్య ట్రెడిషనల్ క్యూ కేంద్రం వ్యవస్థాపకులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముల్లి జంగయ్య యాదవ్, ఆయుర్వేద విశ్రాంత ఆచార్యులు డాక్టర్ పంతులు రఘుపతి, ట్రెడిషనల్ క్యూర్ వ్యవస్థాపకుడు నల్లబోతు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు పునాది - ఫస్టర్ కిడ్స్ ఫ్రీ స్కూల్

### : నాగారం చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 4):"పిల్లల భవిష్యత్తుకు పునాది - ఫస్టర్ కిడ్స్ ఫ్రీ స్కూల్" అని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపల్ పరిధిలోని ఎస్వీ నగర్ రోడ్ నంబర్ 2, లేన్ నంబర్ 3లో ఏర్పాటు చేసిన ఫస్టర్ కిడ్స్ ఫ్రీ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రా రెడ్డి హాజరై, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, "పిల్లల పాఠశాల దశ ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు పునాది అవుతుంది. ఫస్టర్ కిడ్స్ ఫ్రీ స్కూల్




ఆధునిక విద్యా విధానాలతో ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ నిర్వాహకులు లేఖ నాయర్,లతిక నాయర్, షాజీ నాయర్, భువనేంద్రన్ నాయర్, కౌన్సిలర్లు కౌకుట్ల మమత కృష్ణారెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల అనంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా తటాకం నారాయణ శర్మ

### సోమవారం చైర్మన్‌గా ప్రమాణ స్వీకరనోత్సవం



కీసర,మేజర్ న్యూస్ (జనవరి, 04):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా తటాకం నారాయణ శర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. చైర్మన్‌గా ఇది ఆయన 12వ సారి బాధ్యతల స్వీకారమని నారాయణ శర్మ మీడియాకు వెల్లడించారు. ఇప్పటి చైర్మన్ తటాకం నాగలింగం శర్మ పదవీ కాలం ఆదివారం ముగియనుంది. వంశపారంపర్య ధర్మకర్తలైన తటాకం వంశస్థులు చైర్మన్‌గా నియమితులవుతారు. ఈసారి నారాయణ శర్మకు ఈ అవకాశం లభించింది. భక్తుల కోసం సదుపాయాలను మరింత మెరుగుపరచేందుకు కృషి చేస్తానని నారాయణ శర్మ హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న ఈ ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో వారి అవసరాలకు తగిన సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.

### మన్నెం సుబ్రమణ్యం స్మృతిలో

# కార్మికుల కొవ్వతుల ర్యాలీ



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 04):ప్రఖ్యాత పారిశ్రామికవేత్త మన్నెం సుబ్రమణ్యం గుండెపోటుతో మరణించడంతో, వారి స్మృతిని గౌరవించడానికి కీసరలోని మన్నెం ఇండస్ట్రీస్ మరియు ఎం- పవర్ ఇన్ఫ్రాటెక్ కార్మికులు ప్రత్యేకంగా కొవ్వతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని, మన్నెం సుబ్రమణ్యం చూపిన మార్గదర్శకతను గుర్తుచేసుకుంటూ, ఆయన సేవలకు ఘనంగా నివాళి అర్పించారు. కార్మికుల చేతులు వెలుగుల కొవ్వతులతో నిండిపోవడం అందరినీ ఆలోచనలో పడేసింది. "మన్నెం సుబ్రమణ్యం గారు మా ప్రేరణ! ఆయన చేసిన సేవలు మా మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తాయి," అని కార్మికులు భావోద్వేగంగా తెలిపారు.

సూర్య
www.suryaa.com



# బెల్టు షాపులకు సమయం లేకపోవడంతో మరణాలు

▶▶ వైన్ షాపులకు లైసెన్సతో సమయం కూడ ఉంది

▶▶ బెల్ట్ షాపులలో పేద వర్గాలు యువకులు తాగి మరణిస్తున్నారు

▶▶ ఎక్సైజ్ డిపార్ట్మెంట్స్,పోలీస్ డిపార్ట్మెంట్స్ వీటిపై శ్రద్ధ చూపండి

▶▶ ప్రజా ప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే లకు విజ్ఞప్తి

▶▶ బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 04): ప్రతి ఊర్లో ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు సమయం పాటించకపోవడం వల్ల అణుగారిన వర్గాలు 24 గంటల్లో బెల్ట్ షాపులు ఓపెన్ ఉండడంతో తాగుడుకు అలవాటై పేదప్రజలు మరణిస్తున్నారని బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఛాంబర్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడంగ్పేట్ మున్సిపల్లో పారిశుద్ధ్య కార్మికుడు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న బండారి సత్యనారాయణ(32) అకాల మరణం చెందటానికి బాలాపూర్ గ్రామాల్లో బెల్ట్ షాపులు సమయం పాటించగా పోవడమే కారణమని అన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి ఏ సమయం వరకైనా మూసి వేయకపోవడం అణుగారిన వర్గాల పేద ప్రజలు త్రాగుటకు అలవాటై ఎందరో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం ఉన్న ప్రజలందరు ఓట్లేసి గెలిపించిన ప్రజాప్రతి నిధుల,బిఎంసి మేయర్ గాని స్థానిక ఎమ్మెల్యే గాని బెల్ట్ షాపులకు సమయం కేటాయించే విధంగా బడంగ్ పేటకు చుట్టూ ఉండే పోలీసు స్టేషన్లు ఏసీపి లకు , సీఐ లకు ఎక్సైజ్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వైన్ షాపులకు లైసెన్సులు ఇచ్చి సమయం పాటించినట్లు బెల్టు షాపులో కూడ సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కువ శాతం పేద ప్రజలే బెల్ట్ షాపులకు అలవాటై త్రాగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనికి కారణం బెల్ట్ షాపులకు సమయం లేకపోవడం వల్లనే ఏ సమయంలోనైనా తాగడానికి దొరుకుతుందని ఉద్దేశంతో పేద ప్రజల యువకులు బానిస అవుతున్నారు. ఈ బెల్ట్ షాపుల పై చట్టా పరమైన చర్యలు తీసుకోకపోతే బహుజన సమాజ్ పార్టీ తరపున ఉద్యమం పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

# జిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం

## 2023 సంవత్సరం నుండి ఉచితంగా చికిత్స, పరీక్షలు, మందులు




కందుకూరు, మేజర్న్యూస్ ( జనవరి 04):కార్పోరేట్ ఆసుపత్రులు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ రోజులలో చిన్నజియర్ స్వామి కాలేజ్, హాస్పిటల్ సహకారంతో రెండు సంవత్సరాలు నుండి ఉచిత వైద్య శిభిరం ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. కందుకూరు మండలంలోని కొత్తూర్లో జిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2023 సంవత్సరం ఆగస్టు నుండి హోమియో వైద్య సేవలు అందించుటకు దత్తత చేసుకుని ప్రతి గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గ్రామంలోని ప్రజలకు అనేక రుగ్మతలు కలిగిన వారికి బిపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, రుమటాలజీ, చర్మవ్యాధులు, అల్సర్లు, జ్వరం, ఇతర వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారికి జిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లి హోమియో వార్డులో అడ్మిట్ చేసి ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. ఈ వైద్య శిభిరం ద్వారా ఇప్పటి వరకు గ్రామంలో 1000 మందికి ఉచితంగా చికిత్స అదించారు.



★జిమ్స్ ఆసుపత్రి వారి వైద్య సేవలు భేష్ :గ్రామస్తులు పల్లె సతీష్ గౌడ్: జిమ్స్ హోమియో ఆసుపత్రి వారు గ్రామంలో రెండు సంవత్సరాల నుండి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి గురువారం అనేక మంది గ్రామ ప్రజలు వైద్య శిభిరానికి వచ్చి సీనియర్ డాక్టర్ల ద్వారా ఆరోగ్యంపై సూచనలు, సలహలతో పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందిస్తారు. ఇంటింటి వెళ్లి గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలోని ప్రభత్వ పాఠశాల విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్నారు.

★మరిన్ని ఆరోగ్య వైద్య సేవలు అందిస్తాం: అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ మనస్వి – రాబోయే రోజులు ఉచిత వైద్య శిభిరం ద్వారా మరిన్ని ఆరోగ్య వైద్య సేవలు అందిస్తాం. గ్రామీణ ప్రజలు ఆరోగ్యంపై కల్పిస్తు రోగులకు పరీక్షలు నిర్వహించడం జిమ్స్ ఆసుపత్రి గొప్పతనం. అనారోగ్యం ఉన్నవారు ఎవరైన ప్రతి గురువారం గ్రామ పంచాయతీ వద్ద వైద్యులను సంప్రదించవచ్చని డాక్టర్ మనస్వీ తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్న సెక్రెటరీనీ సస్పెండ్ చేయాలి

## సిఐడియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్




షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 04 ) :షాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు సర్దార్ నగర్ గ్రామపంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యదర్శి నీ సస్పెండ్ చేయాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ %ా% గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు కట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని తెలంగాణ గ్రామ పంచాయత్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో పని చేస్తూ గ్రామ ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా గ్రామానికి సేవ చేస్తున్నారని అలాంటి వారి వేతనాలు అక్రమంగా కట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్న సర్దార్ నగర్ పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి నీ డిమాండ్ చేశారు. చేవెళ్ల నియోజకవర్గం లో నోటీసులు ఇచ్చి తొలగిస్తామని బెదిరించిన దాఖలాలు ఇప్పటికీ లేవని కానీ సర్దార్ నగర్ లో మాత్రం కార్మికులకు నోటీసులు ఇచ్చి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. సర్దార్ నగర్ గ్రామపంచాయతీ కార్మికులు నరసింహ, పాపయ్య, శోభ ,నరసింహ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : బీఆర్ఎస్ నాయకులు కార్తిక్‌రెడ్డి

కందుకూరు, మేజర్న్యూస్ ( జనవరి 04): బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి.కార్తిక్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శనివారం కార్తిక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి, కే.రవిందర్ గౌడ్, ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి క్రీడోత్సవాలను జయప్రదం చేయండి

★ మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్

★ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విక్రమ్ గౌడ్

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 04) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని బండలేమూర్ గ్రామంలో నేడు నిర్వహించే 5కే రన్, మహిళలకు 2కె రన్ క్రీడోత్సవాలను జయప్రదం చేయాలని మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విక్రమ్ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో యువకులు గ్రగ్స్, గంజాయికి బానిసలు అవుతున్నారు. వాటికి వ్యతిరేకంగా యువకులలో అవగాహన కోసం యువకులకు 5కె రన్, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలకు 2కె రన్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 3వేలు నగదు, రెండవ బహుమతి రూ. 2వేలు నగదు, మూడో బహుమతి రూ. వెయ్యి రూపాయల నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. కావునా యువతీ, యువకులు ఈ క్రీడోత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# నేడు రావిర్యాల ఉచిత వైద్య శిభిరం

★కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మహేశ్వరం,మేజర్న్యూస్(జనవరి 4): నేడు కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రావిర్యాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ కొండేటి మల్లయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉదయం 09:00 గంటల నుండి మాధ్యాహ్నం 12:00 గంటల వరకు రావిర్యాల మున్సిపల్ కార్యాలయంలో కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తుక్కుగుడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేస్తున్నారు, ఈ ఉచిత వైద్య శిభిరం లో గర్భిణీ స్త్రీలకు , సంతాన లేమితో బాధ పడుతున్న దంపతులకు ప్రత్యేక వైద్యం, మహిళల ఇతర దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి డా సౌమ్య, కె. ప్రసూతి,గైనకాలజిస్ట్, ఇన్ఫర్టిలిరీ స్పెషలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్‌ని సంప్రదించాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిభిరం లో బీపీ, షుగర్, థైరాయిడ్, ఇతర దీర్ఘ కాలిక సమస్యల డాక్టర్ ప్రమోద్ కుమార్‌లను సంప్రదించాలని తెలిపారు. ఉచితంగా టెస్టు లు చేయబడును, ఉచితంగా మందులు ఇవ్వబడును, కావున గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకో కలరు.

# విద్యుత్ మోటారు వైర్లు చోరి చేస్తున్న దొంగల అరెస్ట్





కందుకూరు, మేజర్న్యూస్ (జనవరి 04): పంట పొలాల్లో విద్యుత్ మోటారు వైర్లు చోరి చేస్తున్న దొంగలను కందుకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. కందుకూరు మండలం గూడూరు గ్రామస్తులు ఫిర్యాదు మేరకు సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కానిస్టేబుల్ మల్లేష్, హోంగార్డు శ్రీశైలంలు ఈ నెల రెండవ తేదిన గూడూరు గ్రామ సమీపంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా ఒక ఆటోలో అనుమానస్పదంగా తిరుగతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా స్థానికంగా విద్యుత్ మోటారు వైర్లు దొంగతనం చేసినట్లు తెలిసిందని తెలిపారు. సంపంగి సురేష్, ఒర్సు సాయికుమార్, మరో ఇద్దరు మైనర్ బాలురును అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసి నిందితుల దగ్గర నుండి మోటారు వైరును స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నామని తెలిపారు. శనివారం రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు, పోలీసులు మల్లేష్, శ్రీశైలంలను సన్మానించి ప్రశంసా పత్రాలు అదించారు. కార్యక్రమంలో ఎస్.ఐ పరమేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 04) : శంషాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ లు మాట్లాడుతూ... మున్సిపాలిటీ కార్మికులకు కనీస వేతనం 26,000/- చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు అలాగే కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు పక్క రాష్ట్రంలో ఆంధ్రలో మున్సిపాలిటీ కార్మికులకు ఇస్తున్న ఇరవై ఒక్క 21 వేల రూపాయలను వేతనం ప్రస్తుతం చెల్లించాలని అన్నారు లేదంటే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు డి నాగేష్ జిల్లా కమిటీ సభ్యుడు జయేందర్ మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు టి ప్రవీణ్ యాదమ్మ ఇందిరా సుజాత రావేలా శీను సత్తయ్య రవి అరుణ్ దశరథ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 04): కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రేఖ్యతాండలో ఇద్దరు మృతుల కుటుంబాలకు శనివారం కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఎర్రోళ్ల సత్తయ్య కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరామర్శించి మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని రేఖ్యతండాకు చెందిన కేతావత్ థావుర్యా కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి పరామర్శించి థావుర్యా కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, మాజీ ఉపసర్పంచ్, బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి వివిధ డివిజన్లో పర్యటన

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 04): శనివారం నాడు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి. సరస్వతి వివిధ డివిజన్లలో పర్యటించారు. పలు కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి పొడి చెత్త తడి చెత్త వేరువేరు చేసి స్వచ్ఛ ఆటోలలో వేయాలని కాలనీవాసులకు తెలిపారు. కాలనివాసులకు వివరించాలని శానిటేషన్ సిబ్బంది కి ఆదేశించి ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి కి కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా నాదర్గుల్లో ఏ బీసీ సెంటర్ ను సందర్శించి కుక్కల నియంత్రణకు సంబంధించిన ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. కుక్కలకు వేయవలసిన వాక్సినేషన్ వాటికి ఎలాంటి ఆహార పదార్థాలను ఏస్తున్నారో పరిశీలించారు. కుక్కల నియంత్రణ ఆపరేషన్ సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ పి. సరస్వతి ఆదేశించారు.

# సహాయ నిధి చెక్కుల పంపిణీ

శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 04) : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన చెంద్రన్ గుట్ట కుమార్ తండ్రి చెన్నయ్య 17,000 రూపాయలు మరియు చెంద్రన్ గుట్ట దామోదర్ %వా/శీ% ఆగమయ్య 19,000 రూపాయలు శనివారం నాడు సి.ఎం. రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ చోరువ తో వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.చంద్ర రెడ్డి మరియు నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగొని శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందుగాను లబ్ధిదారులు చెంద్రన్ గుట్ట కుమార్ మరియు చెంద్రన్ గుట్ట దామోదర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేయడడం జరిగింది.ఈ కే.వేంకటేష్ గౌడ్,దండు ఇస్త్రారీ,కే. జీవన్గౌడ్, మోహన్నాయక్, అనేగొని శ్రీధర్ గౌడ్, కుమార్ యాదవ్, డి బిక్షపతి, రాజశేఖర్రెడ్డి, నజీర్, మహేష్, సమీర్ మరియు మీడియా సెల్ అద్యక్షులు నీటు



_ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిమేటెక్ ఎలక్ట్రానిక్స్ యొక్క ఛత్తీస్‌గఢ్ కొత్త ప్లాంట్ భారతదేశంలోని 5, 6 టెక్ విప్లవాన్ని నడిపిస్తుంది

హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలోని చెన్నైలో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న సెమీ కండక్టర్ చిప్స్‌లో గ్లోబల్ అగ్రగామిగా ఉన్న పాలిమేటెక్ ఎలక్ట్రానిక్స్, తన రెండవ భారతీయ ఉత్పత్తి కేంద్రాన్ని నవా-రాయ్‌పూర్‌లో ఏర్పాటు చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుండి ఆహ్వానాన్ని అందుకున్నట్లు ప్రకటించింది. న్యూఢిల్లీలోని హోటల్ తాజ్ మహల్‌లో ఛత్తీస్‌గఢ్ ఇన్వెస్టర్ కనెక్ట్ 2024 ఈవెంట్ సందర్భంగా ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి 23 డిసెంబర్ 2024న ఈ ప్రకటన చేశారు.పాలిమేటెక్, కార్డిఫ్, వేల్స్ నుండి సింప్లీ సహకారంతో, 5.925, 13.75 నోడ్స్ 102-104 మధ్య ఫ్రీక్వెన్సీల కోసం అత్యాధునిక సాంకేతికతతో అధునాతన సెమీ కండక్టర్ చిప్లను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ చిప్‌ల అధునాతన ప్యాకేజింగ్ రాయ్‌పూర్ కొత్త ఫెసిలిటీలో చేయబడుతుంది.

# డా.డి. శోభనకు సావిత్రిబాయి పూలే ఏక్సలెన్సీ అవార్డు-2025 ప్రధానం




అబిడ్స్ జోన్ ఇన్‌చార్జ్జీ,మేజర్‌న్యూస్ః మహిళల విద్యాభివృద్ధి,హక్కుల కోసం సమాజంలోని రుగ్మతులను రూపమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన త్యాయమూర్తి సావిత్రిబాయి పూలేఅని హైకోర్టు మాజీ న్యాయమూర్తి,ట్రిబ్యునల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు చైర్మన్ జస్టిస్ వామన్‌రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నాంపల్లిలోని సరోజినీనాయుడు వనీతా మహావిద్యాలయంలోని గోల్డన్ జూబ్లీ ఆడిటోరియంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా హక్కులు,మానవ హక్కులని తొలిసారి నినదించినది కేవలం సావిత్రిబాయి పూలేఅని ఆయన గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ. డా. ఆక్తర్‌అలీ ప్రసంగిస్తూ భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,చదువుల తల్లి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలేఅని ఆయన చెప్పారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్‌నారాయణ్ ముదిరాజ్ అధ్యక్షతవహించి ప్రసంగిస్తూ విద్యా రంగంలో 36 సంవత్సరాలుగా నిర్విరామంగా విద్యారంగంలో అపార సేవలు అందిస్తున్న విద్యావేత్త ,సరోజినీనాయుడు వనీత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. శోభనకు సావిత్రిబాయి పూలే ఏక్సెలెన్సీ అవార్డు-2025కు ఏంపికచేసినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జస్టిస్ వామన్‌రావు ప్రత్యేకంగా డా. డి. శోభనకు సావిత్రిబాయి పూలే అవార్డును అందజేసి,ప్రశంస పత్రాన్నికూడ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ టెక్నికల్ ఆఫీసర్ డా. రవితేజ,కళాశాల సెక్రెటరి రాజేందర్‌కుమార్,ప్రొ.వీణసారి,డా. కె. రాధిక, డా. సారా నహీద్,డా. సి.హెచ్.ఉమాదేవి, డా. సుబ్బారావు,ప్రొ. గీతా, వనజ,డా. శ్రీవాణి,బత్తుల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు కలికోట బాలరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు సామ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సరం సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను సీనియర్ నాయకుడు బోయాకిషన్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి మండల్ ముదిరాజ్ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి మండల్ ముదిరాజ్ మహాసభ నాయకులు శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డిని తన కాంప్ ఆఫీసులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి మండల్ ముది రాజ్ మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మండల్ ముదిరా జ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజు ముదిరాజ్, గద్వాల్ వంశీ ముదిరాజ్, దండు ప్రసాద్ బాబు ముదిరాజ్, యాదగిరి ముది రాజ్, బిక్షపతి, భూమయ్య, రవి, రంజిత్, అరుణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సబిహాగౌసుద్దీన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్‌లను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సొసైటీ సంక్షేమ సంఘం సభ్యులు షేక్ సుబాన్, నరసింహా, అన్వర్, కైసర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బెస్ట్ లీడర్

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : ఇండియన్ ప్రజాకాంగ్రెస్ ,మాతృదేవోభవ సంస్థల సలహాదారు డా.దేవసేనను వీపీ ఫౌండేషన్ అధ్యక్షురాలు బెస్ట్ లీడర్ అవార్డుతో సత్కరించారు. ఈ మేరకు దేవసేన ఓ ప్రకటనలో తెలి పారు.

